# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 03.09.2025 | 24 క్యారెట్లు 10,609.00 | కిలో వెండి 1,36,100 | 28 °C | సంపుటి:3 | సంచిక:246

www.vishalabharati.com


## నా తల్లిని వదలడం లేదు: ప్రధాని మోదీ



2 లో



# 19 ఏళ్ల కవిత బంధానికి తెర..!

- కల్వకుంట్ల కవిత ఎపిసోడ్‌కు తెర
- సొంత పార్టీపై విమర్శలు చేయడం
- సస్పెండ్ చేస్తూ కేసీఆర్ నిర్ణయం
- 1978 మార్చి 13న జన్మించారు
- తెలంగాణ జాగృతితో ఆదరణ
- ఇద్దరు కుమారులు ఉన్నారు
- 2014-2019 వరకు ఎంపీగా సేవలు
- కవిత రాసిన లేఖ లీక్ కలకలం

2 లో

బీఆర్ఎస్‌లో కల్వకుంట్ల కవిత ఎపిసోడ్‌కు తెరపడింది. గత కొంతకాలంగా సొంత పార్టీపై కవిత విమర్శలు చేయడం తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా బీఆర్ఎస్ పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఇది కేవలం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే పరిమితమైన అంశంగా కాకుండా... అసలు కేసీఆర్ కుటుంబంలో ఏం జరుగుతుందనే చర్చకు దారితీస్తుంది. కేసీఆర్ కుటుంబంలో సంబంధాలను ప్రస్తుతం పక్కనబెడితే... బీఆర్ఎస్‌తో 19 ఏళ్ల కవిత బంధానికి మాత్రం తెరపడింది. అయితే కవిత బీఆర్ఎస్‌లో (గతంలో టీఆర్ఎస్) ఎప్పుడూ చేరారు?, తండ్రి స్థాపించిన పార్టీలో ఏ విధమైన పాత్ర పోషించారు?, ఇటీవలి కాలంలో రాజకీయంగా ఏం జరిగింది? అనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం... విశాలభారతి, స్టేట్ బ్యూరో



## కవితపై భగ్గుమన్న బీఆర్ఎస్

- రాజకీయాలు వర్షాకాలంలో హీటెక్కాయి
- ఒకవైపు కాళేశ్వరం, మరోవైపు కవిత
- హరీష్ రావుపై చేసిన కామెంట్స్ కాక
- దీనిపై బీఆర్ఎస్ సీరియస్ అయ్యింది
- కేసీఆర్ నివాసంలో సమాలోచనలు
- పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు
- రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది
- కవిత ఫోటోల్ని కార్యకర్తలు తీసేశారు

2 లో

## కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

- కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవకతవకలు
- సీబీఐకి అప్పగించనున్న ప్రభుత్వం
- తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది
- ఘోష్ రిపోర్ట్ ఆదారంగా విచారణ
- సీబీఐకి సహకరిస్తామని తెలిపింది
- కేసీఆర్ ఇచ్చిన జీవో 51ను రద్దు



2 లో



## బీఆర్ఎస్ కూలింది: ఎంపీ లక్ష్మణ్

- మొన్న కాళేశ్వరం కూలింది
- నిన్న బీఆరెస్ కూలింది
- జేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు
- బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యింది
- అవినీతి పరులకు బీజేపీలో చోటులేదు
- కాళేశ్వరం అవినీతి కేంద్రానికి లేఖ
- సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన
- ప్రజలకు జవాబు చెప్పాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆర్ఎస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.
పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయాని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి అనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు.
ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటున్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్

**ఆర్మూర్ ,విశాలభారతి:**
నందిపేట మండలంలోని ఉమ్మెడ గ్రామ శివారులో గల బ్రిడ్జిని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు. ప్రజల రాకపోకలు నిమజ్జనం కోసం ఏర్పాటు చేసే క్రేన్లు, లైటింగ్, సదుపాయాలను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని నిజామా బాద్ సిపి సాయి చైతన్య పోలీసులను ఆదేశించారు. నిమజ్జనాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని యువకులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ సంతోష్ కుమార్, స్థానిక ఎస్సై శ్యామ్ రాజ్ అధికారులు తదితరులు ఉన్నారు.



# 19 ఏళ్ల కవిత బంధానికి తెర..!

కల్వకుంట్ల కవిత... 1978 మార్చి 13న జన్మించారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన కవిత... దక్షిణ మిస్సిస్సిప్పి విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ చదివారు. గ్రాడ్యుయేషన్ తర్వాత అమెరికాలో కొన్నాళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌గా పనిచేశారు. ఆ తర్వాత కవిత భారత్‌కు తిరిగివచ్చారు. మరోవైపు కవిత వివాహం వ్యాపారవేత్త దేవనపల్లి అనిల్ కుమార్‌తో జరిగింది. కవిత - అనిల్ కుమార్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

అయితే కవిత ఇండియాకు తిరిగి రాకముందే... ఆమె తండ్రి కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో రాజకీయ పార్టీని స్థాపించి ఉద్యమం కొనసాగిస్తున్నారు. అయితే తండ్రితో పాటు కలిసి నడవాలని నిర్ణయించుకున్న కవిత... 2006లో తెలంగాణ జాగృతి సంస్థను స్థాపించారు. టీఆర్ఎస్‌కు తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా కొనసాగింది. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా భావించే బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ జాగృతి ఇక్కడి ప్రజలలో ఆదరణ పొందింది.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధనగా కొనసాగిన పోరాటల్లో కూడా కవిత పాలుపంచుకున్నారు. తెలంగాణ జాగృతి తరఫున ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. అయితే 2014 వరకు కవిత ఎటువంటి ఎన్నికలలో పోటీ చేయలేదు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత... అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నుంచి గులాబీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. మరోవైపు తెలంగాణ తొలి అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారం చేపట్టింది. 2014-2019 వరకు ఎంపీగా కొనసాగిన కవిత... ఢిల్లీ వేదికగా బీఆర్ఎస్ కార్యకలాపాలను చూసుకోవడంలో కీలకంగా వ్యవహరించారు. కేసీఆర్ కూతురు కావడంతో... బీఆర్ఎస్ జాతీయ వ్యవహారాలలో చురుగ్గా ఉండేవారు.

అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి పోటీ చేసిన కవిత ఓటమి చెందారు. ఆ తర్వాత నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ అయ్యారు. మరోవైపు తెలంగాణలో వరుసగా రెండో సారి అధికారం చేపట్టిన కేసీఆర్... జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు థర్డ్ ఫ్రంట్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేశారు. ఆర్జేడీ, జేడీయూ, ఎన్సీపీ- శరద్ పవార్, శివసేన - ఉద్ధవ్ ఠాక్రే, ఎస్పీ, డీఎంకే, తదితర పార్టీల నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంలో కేసీఆర్ టీమ్‌లో కవిత కూడా ఉన్నారు. అయితే ఆ ప్రయత్నాలు ఫలించలేదు.

ఇక, 2022 అక్టోబర్‌లో టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ పార్టీ అంటూ ప్రకటించేశారు. ఈ క్రమంలోనే కవిత కూడా... భారత జాగృతి పేరుతో వివిధ రాష్ట్రాల్లో కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రచించారు. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చెంది అధికారం కోల్పోవడంతో పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలనే ఆకాంక్షకు బ్రేక్ పడింది.

మరోవైపు కవిత... ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో చిక్కుకుకోవడం సంచలనంగా మారింది. 2024 మార్చిలో సీబీఐ అధికారులు కవితను



హైదరాబాద్‌లోని ఆమె నివాసం నుంచి అరెస్ట్ చేశారు. ఆ సమయంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆమెకు మద్దతుగా న్యాయ పోరాటం కొనసాగించారు. అయితే దాదాపు 5 నెలల పాటు జైలులో ఉన్న కవిత... ఆ తర్వాత బెయిల్‌పై విడుదల అయ్యారు. ఈ సమయంలో కేసీఆర్ ఫ్యామిలీ తీవ్ర భావోద్వేగానికి లోనయింది.

అయితే కొన్ని నెలల్లోనే కేసీఆర్ కుటుంబంలో, బీఆర్ఎస్ పార్టీలో పరిణామాలు వేగంగా మారిపోయాయి.

బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ తర్వాత... కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ లీక్ కావడం కలకలం రేపింది. ఆ తర్వాత నుంచి పలు అంశాల్లో సొంత పార్టీ బీఆర్ఎస్‌కు ప్రతికూలంగా గళం వినిపించడం మొదలుపెట్టారు. బీఆర్ఎస్ పార్టీలో దెయ్యాలు, కోవర్టులు ఉన్నారని కూడా సంచలన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలోనే కవిత తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ జాగృతి బ్యానర్‌లో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలను పెట్టారు. తాను బీఆర్ఎస్‌లో కేసీఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని తెలిపారు.

ఇక, తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ టార్గెట్‌గా సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్‌కు అవినీతి మరక ఎవరి కారణంగా అంటిందనేది ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. కేసీఆర్‌కు పక్కన ఉండేవాళ్ల వల్లనే ఈ దుస్థితి వచ్చిందని కవిత ఆరోపించారు. ఐదేళ్లు నీటిపారుదల శాఖ మంత్రిగా చేసిన హరీష్ రావుది కాళేశ్వరం అవినీతిలో ప్రధాన పాత్ర కాదా? అని ప్రశ్నించారు. అందుకే రెండో టర్మ్‌లో హరీష్ రావును కేసీఆర్ జాప్యం చేశారని అన్నారు. కేసీఆర్‌కు మరక అంటించడంలో హరీశ్‌రావు, సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని ఆరోపణలు చేశారు.

ఇందులో మేఘా సంస్థ పాత్ర కూడా ఉందని ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలు, నీళ్ల గురించి ఆలోచన చేస్తే... హరీష్ రావు, సంతోష్‌లు మాత్రం పెద్ద పెద్ద కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఆస్తులు పెంచుకునే ఆలోచన చేశారని ఘాటు విమర్శలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ చేపట్టే పరిస్థితి రావడం తనను వేదనకు గురిచేస్తోందని అన్నారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎంత? లేకపోతే ఎంత? అని కూడా ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడంతో... పార్టీ లైన్ దాటినందుకు కవితపై సస్పెన్షన్ వేటు వేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు.

## కవితపై భగ్గుమన్న బీఆర్ఎస్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణాలో ప్రస్తుతం రాజకీయాలు వర్షాకాలంలో హీటెక్కాయి. ఒకవైపు కాళేశ్వరం వివాదం, మరోవైపు కవిత మాజీ మంత్రి హరీష్ రావుపై చేసిన కామెంట్స్ తెలంగాణలో కాక రాజేశాయి. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ పై సీబీఐ విచారణకు అప్పగిస్తామని రేవంత్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించింది. దీనిపై ఎమ్మెల్సీ కవిత సోమవారం రియాక్ట్ అయ్యారు. అంతే కాకుండా.. మాజీ మంత్రి హరీష్ రావు, సంతోకుమార్ లపై నిప్పులు చెరిగారు. అసలు వీళ్ల వల్లనే కేసీఆర్ కు చెడ్డపేరు వచ్చిందన్నారు.

తనపై కుట్రలు కూడా చేసింది హరీష్ రావు, సంతోష్ కుమార్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కేసీఆర్ చుట్టు దెయ్యాలు ఉన్నాయని ఇన్ డైరెక్ట్ గా అన్న కవిత ప్రస్తుతం మాత్రం.. నేరుగా హరీష్ రావు, సంతోష్ కుమార్ ల పేర్లు తీసుకొవడం పెద్ద దుమారం రాజేసింది. దీనిపై బీఆర్ఎస్ సీరియస్ అయ్యింది. ఈ క్రమంలో నిన్నటి నుంచి కేసీఆర్ నివాసంలో దీనిపై సమాలోచనలు జరిపారు.

అందరు అనుకున్నట్లే బీఆర్ఎస్ పార్టీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో తెలంగాణ వ్యాప్తంగా ఈ అంశం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. మరొవైపు.. తెలంగాణ వ్యాప్తంగా పార్టీ ఆఫీసుల నుంచి కవిత ఫోటోల్ని బీఆర్ఎస్ కార్యకర్తలు తీసేశారు. హుస్నాబాద్ మల్లె చెట్టు చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టి, హరీశ్ రావు పై కవిత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమె ఫ్లెక్సీని దహనం చేశారు. కవిత బీజేపీ నాయకులకు అమ్ముడు పోయినట్లు వ్యవహరిస్తుందని ఆగ్రహంవ్యక్తం చేశారు.

పార్టీ నాయకులను కించపరిచే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరికలు జారీ చేశారు. మరో వైపు.. పార్టీ క్రమశిక్షణ చర్యలను ఉల్లంఘిస్తే సొంత కూతురి పైన కూడా చర్యలు తీసుకోడానికి వెనకాడని కేసీఆర్ నిర్ణయాలు అభినందనీయ మంటూ.. జుక్కల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. మొత్తంగా కవిత ఎపిసోడ్ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## నా తల్లిని వదలడం లేదు: ప్రధాని మోదీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు చనిపోయిన తన తల్లిని కూడా వదలకుండా విమర్శలు చేస్తున్నారని భావోద్వేగానికి గురయ్యారు. బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్ర కొనసాగున్న వేళ ఓ వ్యక్తి ప్రధానమంత్రి మోదీపై, ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ప్రధాని మోదీ... భావోద్వేగానికి గురయ్యారు. ఇది తనకు చాలా బాధాకరమైన క్షణం అని మోదీ పేర్కొన్నారు. రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేనటువంటి తన తల్లిని దుర్భాషలాడుతున్నారని భావోద్వేగానికి లోనయ్యారు.

వారి ప్రభుత్వాల హయాంలో మహిళలు సురక్షితంగా లేరని కాంగ్రెస్, ఆర్జేడీలపై మోదీ విమర్శలు గుప్పించారు. అలాంటి వ్యక్తులు మహిళా సాధికారతను కోరుకోరని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం బీహార్‌లో "ఓటరు అధికార్ యాత్ర" కొనసాగిస్తున్నారు. అయితే దర్భంగాలో యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ఓ వ్యక్తి... ప్రధాని మోదీపై హిందీలో అసభ్య పదజాలం ఉపయోగించారు. సిమ్రీ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని బితౌలి చౌక్‌లో ఈ ఘటన జరిగినట్టుగా చెబుతున్నారు. అక్కడి నుంచి రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ వెళ్లిపోయిన తర్వాత... కాంగ్రెస్ జెండా ధరించిన వ్యక్తి హిందీ భాషలో మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నట్టుగా చూపిస్తున్న వీడియో వెలుగులోకి వచ్చింది.

ఈ ఘటనపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ప్రధాని మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై



చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని కూడా డిమాండ్ చేసింది. బీజేపీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ శ్రేణులు దర్భంగా, పాట్నాలలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణ కూడా జరిగింది.

అయితే వైరల్ అయిన వీడియోలో ఉన్న వేదిక తాను ఏర్పాటు చేసిందనేని యువజన కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ నౌషాద్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక వీడియో విడుదల చేసిన నౌషాద్... క్షమాపణలు చెప్పారు. దీనిని దురదృష్టకర సంఘటనగా అభివర్ణించారు. అయితే అతడు అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలో తాను అక్కడ లేనని చెప్పారు. ఈ ఘటనతో కాంగ్రెస్‌తో సంబంధం లేదని అన్నారు. "రాహుల్ గాంధీ వెంట నేను అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత... ఆ వీడియో చిత్రీకరించబడినట్లు కనిపిస్తోంది. ఆ సమయంలో నేను అక్కడ లేను... నేను ఇంకా క్లిప్ చూడలేదు. అయినప్పటికీ, ఒకవేళ అక్కడ ఏదైనా జరిగితే నేను క్షమాపణలు కోరుతున్నాను" నౌషాద్ చెప్పారు.

# కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అవకతవకలపై దర్యాప్తు చేపట్టాలని సీబీఐకి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ఎన్డీఎస్ఏ, జస్టిస్ పీసీ ఘోష్ రిపోర్ట్ ఆదారంగా సీబీఐ విచారణ చేయాలని విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం కార్పొరేషన్ ,అంతరాష్ట్ర అంశాలపై విచారించాలని రిక్వెస్ట్ చేసింది. అయితే కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలకు సంబంధించిన విచారణకు సీబీఐకి పూర్తిగా సహకరిస్తామని తెలిపింది.

అలాగే తెలంగాణలో సీబీఐ ఎంట్రీని నిషేదిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 ఆగస్టు 30న కేసీఆర్ ఇచ్చిన జీవో 51ను రద్దు చేసింది. తెలంగాణలో సీబీఐని అనుమతిస్తూ రాష్ట్ర హోం శాఖ జీవో నంబర్ 104ను విడుదల చేసింది. 2023 అక్టోబర్ 21న కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలోని బ్లాక్-7లోని 16, 17, 18, 19, 20, 21 అనే పిల్లర్లు కుంగిపోయాయని తెలిపింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు మునిగిపోవడానికి గల కారణాలను పరిశీలించడానికి ఎన్డీఎస్ఏ ఒక కమిటీని ఏర్పాటు చేసిందని... ఈ కమిటీ 2023 నవంబర్ 1న తన నివేదికను తెలంగాణ ప్రభుత్వానికి అందజేసిందని పేర్కొంది.

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మరో రెండు నివేదికలను సమర్పించిందని తెలిపింది. మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్ఏ నివేదిక పేర్కొందని... ప్రణాళిక, డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నట్టుగా ప్రస్తావించిందని తెలిపింది. ఇక,కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలు, ప్రజా నిధుల దుర్వినియోగం, అవినీతి



ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి 2024 మార్చి 14న తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ పినాకి చంద్ర ఘోష్‌ను విచారణ కమిషన్‌ను నియమించినట్టుగా తెలిపింది.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ 2025 జూలై 31న ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించిందని పేర్కొంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల ప్రణాళిక, నిర్మాణాలలో పూర్తి లోపాలు ఉన్నాయని జస్టిస్ ఘోష్ కమిషన్ తెలిపిందని చెప్పింది. తీవ్రమైన క్రిమినల్ చర్యకు అర్హమైన అనేక లోపాలు, అవకతవకలను గుర్తించి ప్రస్తావించిందని తెలిపింది. కాళేశ్వరంపై పీసీ ఘోష్ నివేదికను ఆగస్టు 4న రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిందని... ఈ నివేదికను ఆగస్టు 31న తెలంగాణ శాసనసభ ముందు ఉంచి, చర్చ జరిపినట్టుగా తెలిపింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి ఆర్థిక సంస్థలు సహా అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు ఈ ప్రాజెక్టులో పాల్గొన్నాయని పేర్కొంది. ప్రాజెక్టు రూపకల్పన, అమలులో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల భాగస్వామ్యంతో సహా ఇందులో ఉన్న సంక్లిష్టతలను పరిగణనలోకి తీసుకుని, దర్యాప్తును సీబీఐకి అప్పగించడం సముచితమని భావించినట్టుగా తెలిపింది.



## సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో మాదారి బుట్టు ఎల్లమ్మ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శిస్తూ తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, ఆవుల సత్యనారాయణ, వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండారు మైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, ఆవుల అంజయ్య, కసరబోయిన నరసింహ, మర్రి నాగరాజు, వెలిమినేటి వెంకటేశం, వేముల నరసింహ, భోగారం ఎల్లయ్య, బోగారం లక్ష్మయ్య, వేముల చిన్న ఎట్టయ్య తదితరులు పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తుమ్మల నరసయ్య సేవాసమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఇలాంటి సహాయక కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.



## అన్నదాన భాగ్యం పూర్వజన్మ సుకృతం

**చౌటుప్పల్ విశాలభారతి:**
గణేష్ ఉత్సవాల సందర్భంగా నేతాజీ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ. అన్నదానంలో భాగస్వామ్యులయ్యే అవకాశం కలగడం పూర్వ జన్మ సుకృతమని, మానవ సేవను మించిన సేవ మరొకటి లేదని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడ పల్లి రోడ్డు లో నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితోపాటు మాజీ చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్లు సంధగళ్ళ విజయ సతీష్ గౌడ్, గోపగోని లక్ష్మణ్ గౌడ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక పూజ అన్నదాన కార్యక్రమం

**సికింద్రాబాద్, విశాలభారతి:**



మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రహ్మాచారి నాయకత్వంలో గణనాధుని అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు, కాలనీ బస్తీ ప్రజలందరూ గణపతి పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని భగవంతుడు అందరికీ అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని పూజలు నిర్వహించడమైనది అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి రాజు సాగర్, బిజెపి కంటెస్టడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, శైలేందర్, రామ్ రెడ్డి, శ్రీధర్, మహేష్, దినేష్, ప్రదీప్, ఎల్లయ్య గౌడ్, మంత్రి రామ చందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**చౌటుప్పల, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలో ఉన్న రాజీవ్ రాజీవ్ స్మారక్ భవనంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన చౌటుప్పల్ మండల,పట్టణ అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్. పెదనంతరం వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు చేసిన సేవ మరువలేనిదన్నారు ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖయ్యూం,కార్యవర్గ సభ్యులు నల్ల నరసింహ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమ్మద్ గౌస్ ఖాన్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్,మున్సిపల్ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

**తొర్రూర్, విశాలభారతి:**
తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఏషియన్ రామకృష్ణ థియేటర్ లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తొర్రూర్ డివిజన్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు పస్తం లక్ష్మణ్, మండల అధ్యక్షులు మాలిక్ ఉపాధ్యక్షులు మధు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలుగు సినిమా ఇండస్ట్రీలో నెంబర్ వన్ హీరోగా ఉంటూ ప్రజలకు మరింత సేవ చేయాన్నారు.. ఈ కార్యక్రమంలోమెగాస్టార్ తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు గుగులోతు రమేష్,గట్ల సతీష్,జక్కుల శంకర్ రాయిశెట్టి రాజశేఖర్, మహేందర్, గాడిపెల్లి సంతోష్,జాటోత్ నరేష్ నగేష్,రజినీకాంత్,శోభన్,ప్రవీణ్, పుట్ట రాజు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మండపాలను దర్శించుకున్న మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి వివిధ మండపాల వద్ద ఏర్పాటు చేసిన మహా గణనాధులను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది , పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 8 వ వార్డు అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మహా గణనాధుని వద్ద అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు యాంజల ప్రహ్లాద్,నిర్వాహకులు పండుగల సంజీవ, పండుగల శ్రీకాంత్ జంగయ్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన డిఈఓ

**మునుగోడు, విశాలభారతి:**



మండల కేంద్రంలోని మంగళవారం విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెల ప్రాథమిక పాఠశాల రావి గూడెం కస్తూర్బా గాంధీ విద్యాలయం మనుగోడు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు వర్షాకాలము కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు.విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి వారి యొక్క సామర్థ్యాలను పరీక్షించారు అదేవిధంగా ఉన్నత పాఠశాలలో ఆన్లైన్ తరగతులు ఐ ఎఫ్ పి ప్యానల్ ద్వారా విద్యార్థులు తొందరగా అర్థం చేసుకుంటారని తగిన సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. సిహెచ్ వెంకటయ్య, పలివెల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు, రావి గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లం మోహన్ కస్తూరిబా గాంధీ విద్యాలయం ఎస్ఓ పుష్పలత పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
03.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


vishalabharathi Telugu Daily




# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**దేవరుప్పుల, విశాలభారతి:**
దివంగత నేత,మాజీ సీఎం డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి,సామాజిక న్యాయానికి అంకితభావంతో పని చేసిన గొప్ప నాయకుడని,ఆయన తీసుకువచ్చిన అభివృద్ధి పథకాలు ఆయనను ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి,ఎస్సీ,బీసీ,సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు,కాడబోయిన గణేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,నాయకులు ఓడపల్లి రవి,మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్,బానోతు రామచంద్రు, ఉప్పుల ఉప్పలయ్య, అధ్యక్షుడు కొంగరి ఉమేష్,సంపత్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

**ఆర్మూర్‌లో...** నందిపేట్, డొంకేశ్వర్ మండల కేంద్రాలలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. ప్రజల గుండెల్లో గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిపేట మండల అధ్యక్షులు మంద మహిపాల్, డొంకేశ్వర్ మండల అధ్యక్షులు గొడిసెరం భూమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఆర్మూర్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను హైదరాబాదులో మంగళవారం ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి ఆర్మూర్ నియోజకవర్గంలో యూరియా పంపిణీ విధానంపై జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతుల అవసరం మేర యూరియా అందుతుందని మంత్రికి విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, సీనియర్ నాయకులు పండిత్ పవన్, మాకు సొసైటీ చైర్మన్ అశోక్, గంగాధర్ గౌడ్ తదితరులు కలిశారు.



# వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన వినయ్ రెడ్డి

**ఆర్మూర్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను హైదరాబాదులో మంగళవారం ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి ఆర్మూర్ నియోజకవర్గంలో యూరియా పంపిణీ విధానంపై జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతుల అవసరం మేర యూరియా అందుతుందని మంత్రికి విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, సీనియర్ నాయకులు పండిత్ పవన్, మాకు సొసైటీ చైర్మన్ అశోక్, గంగాధర్ గౌడ్ తదితరులు కలిశారు.



## తెలుగు ప్రజల హృదయాల్లో

# చెరగని ముద్ర వైఎస్ ఆర్

**జక్కిడి ప్రభాకర్ రెడ్డి**

**ఎల్బీనగర్, విశాలభారతి:**
ఎల్.బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ ఎక్స్ రోడ్ వైస్సార్ చౌరస్తాలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి వైఎస్సార్ గారు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.ఆయన హయంలో ప్రారంభమైన రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య బీమా, 104, 108 మరియు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పావుల వడ్డీ రుణాలు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజా నాయకుడిగా ప్రజల మన్ననలు పొందిన మహానేత వైయస్సార్ అని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాల సాధనే లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణనాధుని భజన లో పాల్గొన్న భక్తులు

**సికింద్రాబాద్, విశాలభారతి:**
వారసిగూడ లో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద పూజలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ బజరంగ్ అవెన్యూ అపార్ట్మెంట్లో మంగళవారం భజన కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. బౌద్దనగర్ రామాలయ భజన బృందం సభ్యులు దివ్యమైన పవిత్రతలో పాల్గొని, ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఏర్పరచారు. రామాలయం భజన గ్రూప్ సభ్యులు సుబ్బరాజు , సుబ్రహ్మణ్యం , గాత్ర గాయి జయలక్ష్మి , సరవణి , నర్సింగ్ రావు , నరేష్ , శ్రీకాంత్, మాధవి , పద్మావతి , ధనుష్ , మాధవ్ కలసి ఆహ్లాదకరమైన, వాతావరణం లో దివ్యమైన భజనలను చేశారు.



# కేసీఆర్ పై నిందలు వేయడం సరికాదు



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు, విశాలభారతి:**
కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కెసిఆర్ పై అవినీతి ఆరోపణలు చేయడం సరికాదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ గోష్ ఘోష్ తప్పుడు రిపోర్టును వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు వారి ఆందోళన చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ నాయకులతో కలిసి రాస్తారోకోలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఘోష్ కమిటీ రిపోర్టును న్యాయస్థానమే తప్పుపట్టిందని,దీని ఆధారంగా కేసీఆర్‌పైన, హరీశ్ రావుపైన ఎటువంటి చర్యలు తీసుకోరాదని,ఈ రిపోర్టు సరిగా లేదని న్యాయస్థానమే చెప్పిందన్నారు. భవిష్యత్తులో కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా,సీబీఐకి నివేదించినా,ఎవరికి ఇచ్చినా కూడా,తెలంగాణ ప్రజలకోసం కాళేశ్వరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలాగా కట్టిన కేసీఆర్ విజయంతో ముందుకు వస్తారని, కాంగ్రెస్ కుట్రలను ఛేధిస్తారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌తో చేతులు కలిపి, బనకచర్లకు నీటిని తరలించేందుకు కాళేశ్వరం మీద కుట్ర చేసి, మేడిగడ్డను సాకుగా చూపెట్టి, తెలంగాణను ఎడారి చేయడానికి కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులూ ఉన్నాయని, వాటిని కేసీఆర్,హరీశ్ రావు ఘోష్ కమిటీ ముందు హాజరై చూపించి,తమ వాదనలు వినిపించారని గుర్తు చేశారు. ఘోష్ కమిటీ రిపోర్టు కాంగ్రెస్ పార్టీ ఆలోచనలకు అనుగుణంగా ఉందే తప్ప, అందులో న్యాయం లేదని, ఇదే విషయాన్ని హైకోర్టు కూడా చెప్పిందని వివరించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, వాటిని ఛేధించుకుని నిప్పులాగా వారిద్దరూ నిలబడతారని, తెలంగాణ ప్రజల్ని కాపాడుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం యూరియా కొరతపై రైతులతో మాట్లాడారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మలతో మాట్లాడి యూరియా సకాలంలో అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరామ్ సుధీర్, బిందు శ్రీనివాస్, నల్లమాస ప్రమోద్, ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్,కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం

# హర్షనీయం



తుమ్మల నాగరాజు రెడ్డి బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు

**చిట్యాల, విశాలభారతి:**
బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం ఆధ్వర్యంలో హర్ష వ్యక్తం చేస్తున్నాం.గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీపై ఎమ్మెల్సీ కవిత బిఆర్ఎస్ ఉంటే ఎంత లేకుంటే ఎంత అంటూ,మరియు పార్టీ ముఖ్య నాయకులపై తీవ్రంగా ఆరోపలను చేస్తూ పార్టీ విలువలని పార్టీ సార్వభౌమత్వాన్ని దెబ్బతిసేలా మరియు పార్టీ కార్యకర్తల మనో ధైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన సందర్భంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ చెప్పినట్టు ఎవరైనా ఎంతటి వారైనా పార్టీ గీత దాటితే ఉపేక్షించేది లేదని క్రమశిక్షణ చర్యలు తప్పవని చెప్పడం,ఇప్పుడు ఆ మాటలకు కట్టుబడి నిజం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీనే కాకుండా,కెసిఆర్ సొంత కూతురు అయినా సరే కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేయడాన్నీ హర్షం వ్యక్తం చేస్తూ,పార్టీకి ఎవరైనా ఒక్కటే గీత దాటితే ఎవరినైనా సహించేది లేదనేదానికి నిలువెత్తు నిదర్శనం అని ఈ సందర్భంగా పత్రిక ముఖాన కొనియాడారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి



- కాళేశ్వరం అవినీతిపై సీబిఐ విచారణ
- స్వాగతిస్తున్న సిపిఐ
- యూరియా కొరతపైహో హో కేంద్రం ప్రభుత్వం లాలూచీ
- ఆత్మ కమిటీ చైర్మన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్

**కురవి, విశాలభారతి:**
స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్త కావాలని ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ కొరివి మండలం కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో తురక రమేష్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల మూడో వారంలో వచ్చే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు తగురీతిలో సమాయత్తం కావలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై విచారణ జరిపిన పిసి ఘోష్ నివేదిక బి ఆర్ ఎస్ అవినీతిని తేటతెల్లంతో చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా మరింత పారదర్శకత కోసం సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కోరడం స్వాగతించవలసిన విషయమని అన్నారు. రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలోహో హో కేంద్రం ప్రభుత్వం రాష్ట్రాన్ని అభాసపాలు చేయాలని కుయుక్తుల్ని, లాలూచీ రాజకీయాలను మానుకొని ,రాష్ట్రానికి న్యాయంగా కేటాయించాల్సిన యూరియా వెంటనే విడుదల చేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుడమ వెంకన్న దొంతు రామ్మూర్తి కన్నె వెంకన్న , రవి, బోల్లు వెంకన్న, కలగూర నాగరాజు, రేపకుల ఉపేందర్, యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను

# స్వాగతిస్తున్నాం



**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీకర్ సమక్షంలో అసెంబ్లీలో తీర్మానం చేయడం సాగతిస్తున్నామని శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు మాధవరావు పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు.రెండోసారి గవర్నర్ దగ్గరికి చేరిన బీసీ బిల్లు మొదటిసారి అమలు చేయలేకపోయిన రెండోసారైనా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్ అమలు చేసి తీరాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో తీర్మానం చేసి సమయం వృధా చేసే విధంగా వారి కార్యాచరణ ఉండకూడదని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ లకు విద్య,ఉద్యోగం,రాజ్యాధికారంలో వాటా కోసం ఎం.పీ ఆర్ కృష్ణయ్య, ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా బీసీలంతా ఉద్యమాలు చేస్తున్నామని గుర్తు చేశారు. అసెంబ్లీ తీర్మానంతో కాలం వెళ్లదీయకుండా పది రోజుల వ్యవధిలో గవర్నర్, కేంద్రంతో బిల్లు ఆమోదింపజేసి తెలంగాణ బిసి ప్రజలకు న్యాయం చేయాలని అధ్యక్షులు వల్లెపు మాధవరావు కోరారు.

# దద్దరిల్లిన మహబూబాబాద్ కలెక్టరేట్

**మహబూబాబాద్, విశాలభారతి:**
మహబూబాబాద్ పట్టణం ఈరోజు విద్యార్థుల నినాదాలతో మార్మోగింది. ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు కొరివి గేట్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ ను ముట్టడించారు. పెండింగ్‌లో ఉన్న 8,500 కోట్ల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు చేతబట్టిన ప్లకార్డులు, నినాదాలు పట్టణ వాతావరణాన్ని మార్మోగించాయి. ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఇరవై నెలలు పూర్తైనా, స్కాలర్షిప్‌ల సమస్యను పరిష్కరించలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులకు ఇది పెద్ద దిక్కు అని, అది లేకపోవడం వల్ల అనేక మంది చదువును మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ఒక హక్కు, కానీ అది ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అందని ద్రాక్షగా మారుతోందని గళమెత్తారు. అంతేకాకుండా మహబూబాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు కొత్త భవనం నిర్మించాలని కూడా డిమాండ్ చేశారు. పాడైపోతున్న పాత భవనాల్లో విద్యార్థులు కష్టాలు పడుతున్నారని తెలిపారు. జిల్లా యంత్రాంగం, ఎమ్మెల్యేలు విద్యా సమస్యలపై శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో మరింత ఉధృతమైన పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. వేలాది మంది విద్యార్థులతో సెక్రటేరియట్ ముట్టడించే దిశగా ఉద్యమం మరింత విస్తరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సింహాద్రి, నాయకులు ఎం.అమీర్, ఉదయ్, వీరేందర్, శృతి, అజీజ్, వంశీ, సమీర్, యాకన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
03.09.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



# వైయస్సార్‌కి ఘన నివాళులు

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి జీవితాలలో వెలు గులు నింపాలని పరితపించిన మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన మహా నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని రంగారెడ్డి జిల్లా మహిళా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చేపల విక్రయ వాహనం ప్రారంభించిన ఎమ్మెల్యే

- సంచార చేపల విక్రయ వాహనం ప్రారంభించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి




**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన సంచార చేపల విక్రయ వాహనాన్ని స్థానిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగా రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా నిరుపేదలైన మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా వారి కుటుంబ సంక్షేమానికి కృషి చేస్తున్నామని దానిలో భాగంగా అనాజ్ పూర్ గ్రామానికి చెందిన పోలేమోని సుగుణ దర్శన్ ముదిరాజులకి మంజూరైన సంచార చేపల విక్రయ వాహనాన్ని మంగళవారం ఉదయం ప్రారంభించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ఏల్లా బాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ల నరేందర్ రెడ్డి, పాలెం శ్రీనివాస్ గౌడ్, మండలి నరసింహ, నార్లకొండ శ్రీశైలం యాదవ్,గుజ్జ రాంరెడ్డి, ఎర్కాలి బాలకృష్ణ గౌడ్, పొన్నాల సురేష్ తో పాటు పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు ఎకరాకు 50 లక్షలు ఇవ్వాలి



- రాజుపేట ను నిర్వాసిత గ్రామంగా ప్రకటించాలి
- పర్యావరణ పరిరక్షణ సింగరేణి దే బాధ్యత
- మాజీ ఎంపీ మీడియం బాబురావు

**మణుగూరు, విశాలభారతి:** మణుగూరు ఓసి విస్తరణలో భూములు కోల్పోయిన తిర్లాపురం, రామానుజవరం పంచాయతీలలో ఎంజాయెమ్మెంట్ సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం అర్హులైన భూ నిర్వాసితులందరికీ మెరుగైన ప్యాకేజీ అందించాలని భద్రాచలం మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక శ్రామిక భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొండాపురం నుండి ఇప్పటి మణుగూరు ఓసి విస్తరణ వరకు అనేక అవకతవకలు జరిగాయని అన్నారు. రెవెన్యూ సిబ్బంది చేతివాటం కారణంగా అర్హులైన నిర్వాసితులకు ఇంకా ప్యాకేజీ రానివారు ఎందరో ఉన్నారని అన్నారు. పాత కొండాపురం నుండి కొత్త కొండాపురం వరకు మూడుసార్లు భూములు కోల్పోయిన గిరిజన భూనిర్వాసితులకు ఎకరాకు 50 లక్షలు ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. 1991లో ఓసి టు విస్తరణలో భాగంగా పాత కొండాపురం గ్రామాన్ని కాలి చేయించారని అప్పుడు ఎలాంటి చట్టాలు ఉపయోగించకుండానే గ్రామాన్ని బలవంతంగా తొలగించారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాసరావు మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, దుబ్బ గోవర్ధన్, కొమరం కాంతారావు, పాయం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో ఘనంగా గణనాథుడికి పూజలు



**శేరిలింగంపల్లి, విశాలభారతి:** కొండాపూర్ లోని సి బ్లాక్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జాతీయ బీసీ దళ్ గ్రేటర్ కార్యదర్శి పొనుగోటి సందీప్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద్ కార్యక్రమంలో భక్తులు వేలాదిగా తరలివచ్చి అన్నప్రసాద్ అనే స్వీకరించారు.సందర్భంగా అయన మాట్లాడుతూ..అన్నదానం మహా పుణ్యధానమని వినాయకుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.తెలంగాణతో పాటు ప్రత్యేకంగా శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, వినాయకుడి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని సందీప్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్. రామరాజు,ఎన్.గోపాల్ రెడ్డి,వి. రామకృష్ణ, డి.లావరాజు,ఫోటోగ్రఫీ సంఘం నాయకులు గణేష్ యాదవ్, ఔదేశ్ నారాయణ,జర్నలిస్టు జల్లె విజయ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం సింగరాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు రాజీనామా పార్టీకి రాజీనామా చేసిన మండల యూత్ ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి వేణు, జోగు నర్సయ్య మరియు జాటోత్ చంద్ర య్య, ఈ సందర్భంగా తాళ్ల పెల్లి వేణు మాట్లాడు తూ సింగరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ గెలుపులో ఎంతో కష్టపడి గెలిపించుకున్నామన్నారు. ఝాన్సీ రెడ్డి నాయకత్వం పై తీవ్ర ఆరోపణలు ఉన్నా కూడా మా గ్రామంలో వెనుకబ డి ఉన్న పార్టీని గెలుపు కోసం కృషి చేసి గెలిపించు కుంటే ఈరోజు కష్టపడ్డ కార్యకర్తలకు నాయకు లకు గుర్తింపు లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నాయకు లు ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెద్దు పోకడలకు పాల్ప డుతున్నారంటూ, ఆరోపణలు ప్రజలకు సమాధా నం చెప్పుకోలేక పోతున్నామంటూ తెలియజేశారు.

# 400 మంది విద్యార్థినీలకు 4 బాత్రూములే



**తుంగతుర్తి, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో400 మంది విద్యార్థినీలకు నాలుగు బాత్రూంలే పనిచేయడంతో విద్యార్థినీలు అనునిత్యం ఆవస్తలు పడుతున్నారు. ఈ సంఘటన పత్రికల ద్వారా విషయం తెలుసుకున్న తహసిల్దార్ దయానందం మంగళవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో 603 మంది విద్యార్థినీలు అడ్మిషన్ పొందగా 416 మంది విద్యార్థినీలు హాజరయ్యారు. గురుకులంలో 650 మంది విద్యార్థినీలకు 72 బాత్రూములు నిర్మాణం చేశారు .కానీ వాటిలో నాలుగు మాత్రమే పనిచేయుచున్నాయి. మిగిలినవన్నీ కూడా పనిచేయడం లేదు. దీంతో విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు. తహసిల్దార్ పాఠశాలలో వంట గది, స్టోర్ రూమును పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తాజా కూరగాయలు వండి పెట్టాలని చూపించారు. అనంతరం గురుకులంలోని బాత్రూంలను పరిశీలించి శానిటరీ వ్యవస్థ బాగాలేదని వాటిని శుభ్రం చేయించాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని ప్రిన్సిపాల్ అరుణశ్రీకి సూచించారు. తాత్కాలికంగా బాత్రూంలను సంపును క్లీన్ చేయించి విద్యార్థినీలకు ఉపయోగంగా ఉండేలా చూడాలని అన్నారు.

శానిటరీ వ్యవస్థ బాగా లేక కొంతమంది విద్యార్థులు టీసీలు తీసుకొని బయటకు వెళ్ళిపోతున్నారని తమ దృష్టికి వచ్చిందనిఅన్నారు. పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రార్ధన సమయానికి అందరూ తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ తక్షణమే యుద్ధ ప్రాతిపదికన గిరిజన గురుకుల పాఠశాలకు ప్రత్యేక నిధులు కేటాయించి మరమ్మత్తులు చేయించాలని విద్యార్థులు తల్లిదండ్రులు ,విద్యార్థి సంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు కోరుతున్నారు.

# తడి, పొడి చెత్త పై అవగాహన

**రాజేంద్రనగర్, విశాలభారతి:** బండ్లగూడ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర మంగళవారం ఉదయం ప్రజలకు తడి, పొడి చెత్త పై అవగాహన కల్పించారు.

కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాలతో 100 రోజుల ప్రణాళిక 'ఒక మార్పు అభివృద్ధికి మలుపు' కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 14వ డివిజన్ లోని జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీ లో తడి, చెత్త పొడి చెత్త, హానికారక చెత్త పై కాలనీ ప్రజలకు కమీషనర్ అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏ ఈ ఈ కుమార్, పలుగురు సిబ్బంది పాల్గొన్నారు.





# వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**మునుగోడు, విశాలభారతి:** దివంగత నేత,మాజీ సీఎం డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి,సామాజిక న్యాయానికి అంకితభావంతో పని చేసిన గొప్ప నాయకుడని,ఆయన తీసుకువచ్చిన అభివృద్ధి పథకాలు ఆయనను ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న .జాల వెంకన్న. పాలకూరి యాదయ్య.పాల్వాయి జితేందర్ రెడ్డి.కుంభం చెన్న రెడ్డి.పందుల భాస్కర్.అప్పారావ్. రామ్ రెడ్డి.బొల్లం మహేష్. మధగోని రుషి గౌడ్.మహేష్.సాయి.చారి. నిఖిల్ తదితరులు పాల్గొన్నారు



# వైయస్ఆర్‌కు ఘన నివాళులు

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ నందు ఏర్పాటుచేసిన తమ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిత్యం నిరుపేదల సంక్షేమం కోసం పరితపించే మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన మహా నీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని, నిరుపేద ప్రజలకు కార్పొరేట్ విద్యను వైద్యాన్ని ఉచితంగా అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు, హైదరాబాద్ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దిన దార్శనికుడు, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మాస్ లీడర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఉప్పల్, విశాలభారతి:** ఒక కోటి 84 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల. అభివృద్ధిలో నంబర్ 1 చిల్కానగర్ డివిజన్ ఎమ్మెల్యే బండారి చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో సుమారు 1 కోటి 84 లక్షల రూపాయలతో సీవరేజ్ మరియు స్టార్మ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో ప్రణాళిక బద్ధంగా దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్

## అజ్మీర హరి సింగ్ నాయక్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో ఉన్నటువంటి జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీలో ఉన్నటువంటి డ్రైనేజ్ సమస్యలను పర్మినెంట్ గా పరిష్కరించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండల పంచాయతీ సెక్రటరీకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.వెంటనే అబ్దుల్లాపూర్మెట్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్పందించి సమస్యలపై దృష్టి సారించి జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీలో ఉన్నటువంటి డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ మాట్లాడుతూ జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీలో ఉన్నటువంటి డ్రైనేజ్ సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినందుకు అక్కడ ఉన్నటువంటి సమస్యపై దృష్టి సారించి పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీర హరి సింగ్ నాయక్, మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ శాఖ కార్యదర్శి వర్త్య రమేష్ నాయక్, కే మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
03.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# కురవిలో బిఆర్ఎస్ ఆందోళన

**కురవి, విశాలభారతి:**
కాలేశ్వరం మీద జరిగిన ఫిసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం సిబిఐకి కేసు అప్పగించిన దానికి నిరసనగా కురవి మండల కేంద్రంలోని 365 హైవే జాతీయ రహదారిపై బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోతు కవిత,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో రహదారిపై బేటాయించి మానుకోట జిల్లా కేంద్రంలోని వివిధ కార్యక్రమాలకు ప్రారంభోత్సవానికి వస్తున్న రాష్ట్ర మంత్రులును అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య,బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు గుగులోతు రవినాయక్,మాజీ ఎంపీపీ రామచంద్రయ్య,మాజీ ఆలయ చైర్మన్ రాజు నాయక్,బిఆర్ఎస్ నాయకులు నూతక్కి నరసింహారావు,మాజీ ఉపసర్పంచ్ సంగెం భరత్,పేర్ల గణేష్,మాజీ సర్పంచ్ బోడ శ్రీను,బాదే నాగయ్య,ఐలి నరహరి,నెహ్రూ,మాజీ సర్పంచ్ వినోద్,మాజీ ఉప సర్పంచ్ భాస్కర్,రమేష్, సూర్య,చల్లగుండ్ల గణేష్,పోచారం దాసు, చలగుండ్ల ప్రవీణ్,ఇరుగు వెంకన్న, దుడ్డేల వినోద్, శ్రీను, శంకర్ లు తదితరులు నాయకులు సుమారు 500 మందితో రోడ్డుపై ధర్నా చేశారు.



# తెలంగాణను ఎడారిగా మార్చే విద్రోహ చర్య

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి రైతులకు యూరియా ఇవ్వకుండా మోసం చేస్తూ కెసిఆర్ పై సిబిఐ కేసు అంటూ తెలంగాణ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామా రావు )ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి అధ్వర్యంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ చౌరస్తా లో మహాధర్నా చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ తో పాటు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు రాము యాదవ్ , యువజన విభాగం అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, ఎడ్లకాడి సూర్యం, రాజేష్ యాదవ్, ఈర్లపల్లి ప్రవీణ్, ఆప్కో రాజు,జగదీష్ ,జీ.రాజు , సరికొండ దుర్గేష్ , ఈశ్వర్ , జె.సునీల్ , జగన్ , చంద్రశేఖర్ రెడ్డి , లక్ష్మీ అక్క , సరితా మహేష్ , నరేష్ యాదవ్ , అరుణ్ ముదిరాజ్ , భూదేవి , అరుణ రెడ్డి , చిరంజీవి , పద్మమ్మ , పుష్పమ్మ , సుగుణమ్మ , వెంకటరమణ , నరేష్ యాదవ్ , భాస్కర్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కేసీఆర్ పై ఈగ వాలిన ఊరుకునే ప్రసక్తే లేదు

**దేవరుప్పుల, విశాలభారతి:**
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించడాన్ని నిరసిస్తూ దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి ప్రధాన చౌరస్తాలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి ఆద్వర్యంలో నల్ల కండువాలతో ధర్నా,రాస్తారోకో నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు.శాసన మండలి సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పై పెద్దఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని,కేసీఆర్ ను జైల్లో వేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదని,కాళేశ్వరం ప్రాజెక్ట్ కు ఒక పిల్లర్ కూలితే ప్రాజెక్ట్ పోయిందంటున్నాడని,తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన కేసీఆర్ పై ఈగ వాలిన ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రజలు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెబుతారని, తెలంగాణను మళ్ళీ ఆంధ్ర పెత్తందారుతనం చేయాలని చూస్తున్నడని, రైతులకు ఎరువుల బస్తాలు ఇవ్వడుకాని డబ్బుల సంచులు ఢిల్లీకి తీసుకెళుతున్నారు. మేడుగడ్డను రిపేరు చేసి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్,మాజీ జిసిసి చైర్మెన్ ధరావత్ గాంధీ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గణనాదుడి సేవలో రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మాదినగూడ శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.వేడుకల్లో భాగంగా బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు బోయిని అనూష మహేష్ యాదవ్ ల సహకారంతో పూజ,అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్, స్థానిక బిజెపి నాయకులు,మిత్రులతో కలిసి బోయిని అనూష మహేష్ యాదవ్ పాల్గొని ఆ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాని ప్రారంభించారు. ఈ మేరకు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటా విఘ్నేశ్వరుని కటాక్షం సదా ఉండాలని,ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, వారు చేపట్టే పనుల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయాలు సాధించాలని గణనాధుని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సురేష్ కురుమ, కుమార్, శంకర్, ఆంజనేయులు, దినేష్, శ్రీనివాస్ యాదవ్,కాలనీ వాసులు,భక్తులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా గణపయ్యకు పూజలు

**మునుగోడు, విశాలభారతి:**
మండల కేంద్రంలో 1.వ వార్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ చారి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.. పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,గోలి మారయ్య,పెరుమాళ్ళ యాదగిరి,పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,గాలి జీవన్,బసనగర రాము,ముచ్చపోతుల పవన్,,చింతపల్లి వంశీ,విఘ్నేశ్వర కమిటీ సభ్యులు , కాలని వాసులు పాల్గొన్నారు.



# యురియా కోసం క్యూలో రైతులు



**కురవి, విశాలభారతి:**
యూరియా కోసం రైతులకు ప్రతిరోజు తిప్పలు తప్పడం లేదు.మంగళవారం కురవి మండల కేంద్రంలోని ఆంధ్ర బ్యాంకు కర్షిక సేవా సహకార సంఘం.లి యురియా కోసం వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్యూలో నిలబడి అవస్థలు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు వెల్లువెత్తాయి. రైతు మహిళలు క్యూ లైన్ లో తిండి కూడా లేకుండా ఒక్క బస్తా ఇచ్చిన సాలు రైతు మహిళలు పెద్ద సంఖ్యలో క్యూలో నిలబడి విసుకెత్తిపోతున్నారు.దీన్ని ఆసరాగా తీసుకొని అధికారులు టోకెన్ ఇవ్వడంలో తీసుకోవడంలో జాప్యం చేస్తూ రైతులను తిప్పించుకుంటున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం లారీ లోడ్ రాగానే రైతులకు టోకెన్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.లారీలలో యూరియా రావడంతో బస్తా యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా రైతులకు సరిపడే యూరియా అందించే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఉదయం పెద్ద సంఖ్యలో క్యూ కట్టారు.గత కొద్ది రోజులుగా యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయం 8 గంటలకే వచ్చామని,మధ్యాహ్నం 12 గంటలు కావస్తున్నా ఇంకా యూరియా దొరకడం లేదని రైతులు నిరాశగా చెప్పారు.

**యూరియా దొరకడం లేదని రైతులు నిరాశ**

# కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



**ఆర్మూర్, విశాలభారతి:**
నందిపేట్ మండల కేంద్రంలో బి అర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించి, బస్టాండ్ ఎదురుగా కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాచ్చర్ల సాగర్ మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతిష్టను తగ్గించాలని కుట్రతో సిబిఐ పేరుతో కక్షపూరితంగా వేధింపులకు గురి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరాన్ని కులగొట్టి ఆంధ్రకు బనకచర్ల పోలవరం ప్రాజెక్టుకు సరిపడా నీళ్లు ఇవ్వడానికే లోపాయికారి జరుపుకొని కాలేశ్వరా న్ని జల సమాధి చేయడానికి ప్రయత్నిస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న, మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్, ఎర్రటి మోహన్, కొత్తూరు భరత్, దారం సురేష్, ఉప్పరి భూమేష్, తాటికాయల సుభాష్, రామారావు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దీవెనలు ఇచ్చే విఘ్న రాయుడికి దీపారాధన



**జనగాం, విశాలభారతి:**
జనగాం వాసవి కాలనీ పేస్-2లో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాలనీలోని మహిళలు అందరూ, పాల్గొనీ మొదట ముగ్గుతో శివలింగం బొమ్మ గీసి, లింగం చుట్టూ రకరకాల పువ్వుల ముగ్గులు,రంగులు వేసి, అందులో దీపాలతో అలంకరించి, భక్తిశ్రద్ధలతో దీపారాధన సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిడిగం వీరేశం పుష్ప, మాశెట్టి సంతోష్ షాలిని, శివగారి కిరణ్ రజనీ, పల్లె గణేష్ కమల, చంద్రయ్య లక్ష్మి,హరిప్రసాద్ పావని, వెంకటరాజు శిరీష, ప్రవీణ్ జ్యోతి, రాజేందర్ నీరజ, నాయిని శ్రీనివాస్ నళిని, కాలనీ దంపతులంరు, కాలనీ పిల్లలు పెద్దలు భక్తులందరూ, పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ వర్ధంతి



**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోకారం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు, ప్రజానాయకుడు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ నూతి రమేష్ మాట్లాడుతూ %-% "వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రజల కోసం జీవితాంతం పోరాడిన మహానేత. ఆయన పాలనలో రైతు, కార్మికుడు, పేద, మధ్యతరగతి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో ఆయన చేసిన సేవలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని కొనియాడారు. గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయన ప్రతిమకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రజాహిత కార్యక్రమాలను స్మరించుకున్నారు.

# అంజలి రెసిడెన్సీలో ఆగిన ట్రంక్ లైన్ పనులు



**ఎల్బీనగర్, విశాలభారతి:**
ఖైరతాబాద్ జలమండలి %నవీఔాడాదీ% ప్రధాన కార్యాలయంలో ఎం.డి కే.అశోక్ కుమార్ రెడ్డి ఐఏఎస్ ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి డివిజన్లోని వివిధ ప్రాంతాల్లో నూతన మంచినీటి పైప్ లైన్లను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేసి వారితో పాటు స్వాతీ రెసిడెన్సీ కాలనీ అధ్యక్షులు సీమ.సోమనాథ్ ని ఎండి కి కల్పించి ఆగిపోయిన ట్రంక్ లైన్ గురించి ఎండి తో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్కు బిల్లులు మంజూరైన పనులు మొదలు పెట్టకపోవడం, నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దాదాపు 15 నుండి 20 కాలనీలకు మేలు చేకూర్చే ఈ పనిని అతితొందరగా ఇంకొక కాంట్రాక్టర్ను అలర్ట్ చేసి పనులను మొదలు పెట్టాలని అదేవిధంగా కాలనీలో ట్రంక్ లైన్ పనులు మధ్యలో ఆగిపోవడం వలన వివిధ కాలనీలకు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.డివిజన్లోని శివారు ప్రాంతాల్లో దినదిన అభివృద్ధి చెందుతున్న కాలనీలలో నూతన మంచినీటి పైప్ లైన్లు వేయాలని అదేవిధంగా ఎస్టిమేషన్ వేసి టెండర్కు ప్రాసెసింగ్ లో ఉన్న వాటిని తొందరగా ప్రకటించి పనులు మొదలు పెట్టాలని కోరడం జరిగిందని అన్నారు.

# వినాయకున్ని దర్శించుకున్న బీజేపీ నాయకులు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోనీ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి విలేజ్, ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ, హౌసింగ్ పలు ప్రాంతాల్లో వినాయక్ నవరాత్రు ఉత్సవాల లో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ మరియు అన్నదానం కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. అదే విధంగా నిమజ్జనానికి వినాయకులను తరలిస్తున్న మండప నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు, సూచనలను తెలియజేయడం జరిగింది. ప్రజలందరూ అధికారులను అన్ని విధాల సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను శాంతియుత వాతావరణంలో



ఆనందంగా పండుగను జరుపుకోవాలని తెలియజేయడం జరిగింది.

## గణేష్ మండపాన్ని దర్శించుకున్న కార్పొరేటర్ కళ్లెం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీ వాసులు ఏర్పాటుచేసిన మహా గణనాధుని మండపంను స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం కాలనీ వాసులు ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు పార్వతి, ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు చిన్న, వెంకట్ రెడ్డి, వెంకటనారాయణ, లక్ష్మణ్, ఎర్ర శ్రీకాంత్, కాలనీ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.